ప్రజాశక్తి

బుధవారం 26 ఏప్రిల్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

కౌన్సిల్ నిబంధనలకు పాతర

- అజెండాలోకి మేయర్ ఏకపక్షంగా పలు ప్రతిపాదనలు
- రూ.100 కోట్ల స్థలాన్ని వైసిపికి ధారాదత్తం చేసేందుకు యత్నం
- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ విమర్శ

ప్రజాశక్తి - విజయవాడ

కౌన్సిల్‌లో సంఖ్యాబలం ఉందని, ఎలా చేసినా చెల్లుబాటవతుందనే ధీమాతో మున్సిపల్ నిబంధనలు, సాంప్రదాయాలకు విరుద్ధంగా విఎంసి మేయర్ రాయన భాగ్యలక్ష్మి పలు ప్రతిపాదనలను ఏకపక్షంగా కౌన్సిల్ అజెండాలోకి తీసుకువచ్చారని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ విమర్శించారు. వీటిలో అధికార వైసిపి కార్యాలయం పేరుతో ప్రభుత్వ స్థలాన్ని కాజేసే ప్రతిపాదన కూడా ఉందన్నారు. ఈ నెల 27న జరిగే విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో నిబంధనలకు విరుద్ధంగా తీసుకువచ్చిన ప్రతిపాదనలపై అధికార పక్షాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. స్థానిక శ్రీశ్రీ భవన్లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో కాశీనాథ్, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు మాట్లాడారు. ఈసమావేశంలో కాశీనాథ్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజావసరాలు తదితర అత్యవసర అంశాలైతే అప్పటికప్పుడు టేబుల్ ఐటమ్ (88కె) కింద విఎంసి కార్యాలయం తరుపున కౌన్సిల్ అజెండాలోకి ప్రతిపాదనలు తీసుకొచ్చే సాంప్రదాయం ఉందని, అయితే దానికి భిన్నంగా అత్యవసరం కాకపోయినా కొన్ని ప్రతిపాదనలు తెరపైకి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్, పక్కన బోయి సత్యబాబు

తెచ్చారని విమర్శించారు. అజెండాలోని 53 ప్రతిపాదనలకుగాను ఏకంగా 10 ప్రతిపాదనలు మేయర్ పేరుతో అజెండాలోకి రావడం శోచనీయమన్నారు. రేకుల షెడ్డు తొలగింపు, రోడ్డు నిర్మాణం తదితరాలు అత్యవసర అంశాలు కాదని, కౌన్సిల్‌లో సమగ్రంగా చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సిన ఈ అంశాలను సైతం తీసుకురావడం దారుణమన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, విద్యాసంస్థల ఏర్పాటు, ఇతర ఏదైనా ప్రజోపయోగ అవసరాలకు విఎంసి పరిధిలో ఎటువంటి స్థలాలు లేవని చెప్పే అధికార వైసిపి నేతలు, అధికారులు విద్యాధరపురం లేబర్ కాలనీలో రూ.100 కోట్లకుపైగా విలువ చేసే 1.10 ఎకరాల స్థలాన్ని నగరంలోని అధికార వైసిపి కార్యాలయానికి

(మిగతా 6లో)

పిఎంఎవై ఇళ్ల లబ్ధిదారులపై

అప్పుల భారం

- సుదీర్ఘకాలంగా బిల్లులు పెండింగ్
- డబ్బుల కోసం 7,599 మంది ఎదురుచూపు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందక అర్హులైన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) పథకాన్ని పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. ఈ పథకం కింద నిర్మించుకున్న గృహాలకు సుదీర్ఘకాలంగా బిల్లులు మంజూరుకావడం లేదు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో మొత్తం 7,599 మంది లబ్ధిదారులు పిఎంఎవై పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణానికి పెద్దఎత్తుల అప్పులు చేశారు. అయితే కేంద్రం నుండి బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆ అప్పులకు వడ్డీలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు.

బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో 10 వేల మందిని పిఎంఎవై గ్రామీణ్, పిఎంఎవై అర్బన్ స్కీంలకు గృహ నిర్మాణ సంస్థ ఎంపిక చేసింది. గత ఏడాది ఏప్రిల్‌లో లబ్ధిదారులకు ఈ గృహ నిర్మాణాలకు సంబంధించిన పత్రాలను అందించింది. అయితే ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపికలో లోపాలు జరిగాయనే కారణంతో అధికారులు సర్వే నిర్వహించారు. సర్వే నిర్వహించే నాటికి చనిపోయిన, గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులు 3,100 మందిని ఈస్కీం నుంచి తొలగించారు. 6,999 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలకు ఆమోదం తెలిపారు. ఏడాది క్రితం గృహ నిర్మాణాలకు అనుమతించినా ఇప్పటికీ బిల్లులు జమ కాలేదు. ఈ



ఇంటి నిర్మాణ మంజూరు పత్రం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - గృహ నిర్మాణ సంస్థ

జిల్లా కలెక్టర్ / కార్య నిర్వాహక సంచాలకులు వారి కార్యవర్తనములు
KRISHNA జిల్లా

ఉత్తర్వు నెం.: Rc.No.841/AME/PMAY-G/2021-22/2021 తేది: 01.04.2022

విషయము : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ - "నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు" కార్యక్రములో పి.ఎమ్.ఎ.వై. - వైయస్.ఆర్. గ్రామీణ 2021-2022 గృహ నిర్మాణ పథకము - ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకము అనుసంధానముతో గ్రామీణ ప్రాంత పరిధిలో లబ్దిదారుడు స్వయంగా గృహ నిర్మాణము చేపట్టు పథకము - ఇళ్లు మంజూరు ఉత్తర్వులు జారీ చేయడమైనది.

సూచిక : 1) ప్రభుత్వ ఉత్తర్వులు ఎమ్.ఎస్.నెం.2 హౌసింగ్ (ఆర్ & యు.హెచ్.ఎ2) డిపార్టుమెంటు, తేది : 31-03-2022

ఉత్తర్వులు : పై సూచిక సందలి ఉత్తర్వులను అనుసరించి CHITTURPU గ్రామము CHITTURPU పంచాయితీ పరిధిలోని GHANTASALA మండలము KRISHNA జిల్లాలో నివసించుచున్న శ్రీమతి / శ్రీ KALANGI SOBANADRI భర్త / తండ్రి VENKATESWARALU వారికి "నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు" కార్యక్రమములో పి.ఎమ్.ఎ.వై. - వైయస్.ఆర్. గ్రామీణ్ గృహ నిర్మాణ పథకము క్రింద 113768508 ఐడితో ఒక గృహము మంజూరు చేయడమైనది. మంజూరైన ఇంటి విలువ గ్రామీణ ప్రాంత పరిధిలో మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నిధులు రూ. 30,000/- లతో కలిపి రూ. 1,80,000/- గా ఉండును.

పిఎంఎవై ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు చేసిన పత్రం

స్కీంలోనే 2016-17, 2018-19 ఆర్థిక సంవత్సరాల్లో గృహాలు మంజూరైన మరో 600 మందికి కూడా ఇంకా బిల్లులు జమ కాలేదు.

వడ్డీల భారం

ఈ స్కీంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల వరకు గృహ లబ్ధిదారునికి ప్రభుత్వం మంజూరు చేయాలి. ఈ పథకంలో నిర్మించుకునే గృహాలకు వివిధ నిర్మాణ దశల్లో సొమ్ము జమవుతుందని అధికారులు చెప్పడంతో లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్టారు. కొంత మేర అప్పులు చేసి ఇటుక, ఇనుము, సిమెంట్ తదితరాలను సమకూర్చుకున్నారు. నిర్మాణ కూలీలకు డబ్బులు చెల్లించారు. గృహ నిర్మాణాలకు చేసిన అప్పుకు నెలకు నూటికి రూ.2 నుండి రూ.3ల చొప్పున వడ్డీగా నెలకు ఒక్కో లబ్ధిదారుడు సగటున రూ.3 వేల వరకు చెల్లించాల్సి వస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు.

పూర్తి వసతులతో టిడ్కో గృహాలు

- త్వరలో సిఎం చేతుల మీదుగా పంపిణీ
- కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి - గుడివాడ

గుడివాడలోని టిడ్కో గృహాలు అన్ని వసతులతో నిర్మాణం పూర్తి చేసుకున్నాయని, త్వరలో వాటిని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందిస్తామని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. మంగళవారం ఆయన గుడివాడ మండలం బొమ్ములూరు సమీపంలో నిర్మాణం పూర్తి చేసుకున్న టిడ్కో గహాలు, మల్లయపాలెంలో చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పనుల పురోగతి పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుడివాడలో 80 ఎకరాలలో 8,912 టిడ్కో గృహాలను మొదటి, రెండు దశలుగా నిర్మాణం చేపట్టి అన్ని మౌలిక వసతులతో పూర్తి చేసినట్లు తెలిపారు. లెవలింగ్, ఆర్చీ నిర్మాణం వంటి

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

చిన్నచిన్న పనులు మిగిలి ఉన్నాయని, అవి కూడా పూర్తి కాగానే ముఖ్యమంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందిస్తామని చెప్పారు. గృహాల ప్రారంభోత్సవ సమయానికి మిగిలిన అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమీపంలోని రైలు బ్రిడ్జి కింద నుంచి మున్సిపాలిటీ పైపులైను నిర్మాణం, మురుగునీటి శుద్ధి కర్మాగారం ఏర్పాటు పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకపక్క టిడ్కో గృహాలు, మరో ప్రక్క జగనన్న ఇళ్లతో గుడివాడ ప్రాంతం జిల్లాకు మోడల్ ప్రాజెక్ట్‌గా నిలువనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 177 ఎకరాలలోని మల్లయ్యపాలెం జగనన్న ఇళ్ల నిర్మాణాల లేఅవుట్లో మౌలిక వసతులను కల్పించి లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. మంజూరైన 4వేల గృహాలకుగాను 2,100 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు ఆయనకు వివరించారు.

రీసర్వే పనుల పరిశీలన

బొమ్మలూరు గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న పొలాల్లో సర్వే సిబ్బంది చేపడుతున్న రీసర్వే పనుల పురోగతిని కలెక్టర్ రాజాబాబు పరిశీలించారు. బొమ్ములూరులో 719 సరిహద్దు రాళ్లను పాతాల్సి ఉండగా, 500 పూర్తి చేశామని, మండలంలో మొత్తం 16 వేలకుగాను 6,050 సరిహద్దు రాళ్లను పాతామని కలెక్టర్‌కు అధికారులు వివరించారు. పక్క గ్రామాల నుంచి అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకుని రోజుకు వెయ్యి చొప్పున వారం రోజుల్లో మిగిలిన స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం గుడివాడ తహశీల్దారు కార్యాలయంలో కలెక్టర్ స్పందన అర్జీలు, గహ నిర్మాణాలు, తాగునీరు, రీసర్వే తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ వెంట గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి, డిఆర్‌డిఏ పీడీ పిఎస్‌ఆర్ ప్రసాద్, హౌసింగ్ పీడీ జీవీ సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ

(మిగతా 6లో)

మచిలీపట్నంలోని కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ధర్నాలో ఎపి జెఎసి అమరావతి నేతల డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మచిలీపట్నంలోని కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఎపి జెఎసి అమరావతి పిలుపు మేరకు నిర్వహించిన ఈధర్నాలో ఎపి జెఎసి అమరావతి కష్ణా జిల్లా అధ్యక్షులు తోట వెంకట సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడికి గురవుతున్నారని, నెలవారీ జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సర్వీస్ రెగ్యులరైజ్ కానందున ఒకే వేతనంపై పని చేస్తున్నారని అన్నారున. అలాగే ప్రమోషన్లు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కనీసం ఐడెంటిటీ కార్డు కూడా వారికి లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ హెల్త్ కార్డు మంజూరు చేయాలని, చనిపోయిన ఉద్యోగులకు మట్టి ఖర్చుల కింద ఇవ్వాల్సిన నిధులు వారికి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుమన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న ప్రతి రాయితీనీ వారికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామ్, కోఆపరేటివ్ సర్వీసెస్

(మిగతా 6లో)

రైతులకు సబ్సిడీ యంత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు మంగళవారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సీహెచ్ సీల ద్వారా రైతులకు 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ (సిహెచ్‌సి) గ్రూపులను ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా 40 శాతం రాయితీతో వారికి అవసరమైన యంత్ర పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయంలో రైతులు కొత్త టెక్నాలజీని వినియోగించుకునేలా ప్రభుత్వం వ్యవసాయ డ్రోన్లను అందుబాటులోకి తీసుకువస్తుందని తెలిపారు. డ్రోన్‌ల ద్వారా పురుగుమందుల పిచికారీ, ఎరువులు చల్లడం వల్ల రైతులకు సమయం ఆదా అవటంతో పాటు, వ్యవసాయ ఖర్చు కూడా తగ్గుతుందన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన న్యాయవాదులు

ప్రజాశక్తి-నందిగామ: కష్ణాజిల్లా ప్రిన్సిపల్ జడ్జి అరుణాసారికను నందిగామ న్యాయవాదులు మంగళవారం కలిసి సన్మానించారు. నందిగామ నూతన కార్యవర్గ సభ్యులైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ళపాటి భాస్కరరావు, కార్యదర్శి పి ప్రకాష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ ఆజాద్, సీనియర్ న్యాయవాది నంద్రు బాబు, విద్యాసాగర్, కష్ణాజిల్లా ప్రిన్సిపల్ డిస్టిక్ జడ్జి అరుణ సారికాను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. చివరి దశలో ఉన్న నూతన బిల్డింగ్ పనులను వేగవంతం చేయాలని కోరారు. జిల్లా జడ్జి స్పందించి సంబంధిత అధికారులతో చర్చించారు. త్వరలోనే బిల్డింగ్ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు.

మహిళపై కుక్కల దాడి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ అయేధ్యనగర్‌లో వీధికుక్కల దాడిలో ఓ మహిళకి తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్తుండగా ఒక్క సారిగా వీధి కుక్కలు దాడిచేసినట్లు బాధితురాలు తెలిపింది. స్థానికులు తక్షణమే స్పందించి కుక్కలను చెదరగొట్టి బాధితురాలిని అస్పత్రికి తరలించారు. నగరపాలక సంస్థ అధికారులు కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-భవానీపురం: రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో

మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 24వ తేదీ రాత్రి 8.40 నిమిషాలకు గొల్లపూడి పద్మావతి కళ్యాణ మండపం ఎదురుగా హైవేపై రోడ్ దాటుచున్న వ్యక్తిని బొలెరో వ్యాన్ వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. సుమారు 50 సం వయసు ఉంటుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-విజయవాడ: విద్యుత్ సంస్థలో అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనట్లయితే ఆందోళన చేయాల్సి వస్తోందని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ సిపిడిసిఎల్ కమిటీ నుంచి యూనియన్ డిస్కం అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు అన్నారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ ఆధ్వర్యంలో ఎపి సిపిడిసిఎల్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇపిఎఫ్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగులందరికీ అపరిమిత వైద్య సదుపాయం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. 45 శాతం ఫిట్‌మెంట్‌తో గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఉద్యోగులందరికీ వేతన సవరణ వెంటనే చేయాలని కోరారు. ఈ వేతన సవరణను జెఎల్‌ఎం గ్రేడ్-2 లందరికీ వర్తింప చేసి అమలు చేయాలన్నారు. గత ఏడాది జులై, ఈ ఏడాది జనవరి రెండు డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు, పెన్షన్ చెల్లించాలని తదితర పలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనట్లయితే ఆందోళన చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్కం ప్రధాన కార్యదర్శి ఎల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక శాఖ స్థలంలో వైసిపి కార్యాలయ నిర్మాణం తగదు : సిపిఎం

స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురం 44వ డివిజన్ లేబర్ కాలనీలో కార్మిక శాఖకు చెందిన రూ.50 కోట్ల విలువైన రెండెకరాల స్థలాన్ని కబ్జా చేసి దానిలో వైసిపి కార్యాలయం ఏర్పాటు చేయటం తగదని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అన్నారు. ఆ స్థలంలో పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆ స్థలాన్ని సిపిఎం పశ్చిమ సిటీ నాయకులు ఇ.వి.నారాయణ, కె.సూరిబాబులతో కలిసి సత్యబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మీడియాతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని కార్మిక శాఖకు చెందిన 30 ఎకరాల విలువైన స్థలం కొంతమంది ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. స్టేడియం నిర్మాణం 15 ఏళ్లుగా కలగా మిగిలిపోయిందన్నారు. స్టేడియం స్థలంలో భాగమైన రెండెకరాల స్థలంలో వైసిపి కార్యాలయం నిర్మాణానికి ఎన్‌ఓసి ఇవ్వటం కోసం ఈ నెల 27వతేదీన జరిగే కౌన్సిల్ సమావేశంలో మేయర్ ముందస్తుగా ధ్రువీకరరించారని, దాన్ని కార్పొరేటర్లు ఆమోదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇటీవల ఈ స్థలంలో జరిగిన ఇఫ్తార్ విందులో సిఎం పాల్గొన్నారని, ఈ స్థలాన్ని ప్రజల కోసం వినియోగిస్తారా, సొంత ప్రయోజనాల కోసం వినియోగిస్తారో ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు. పార్టీ కార్యాలయ నిర్మాణం ప్రతిపాదన రద్దు చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులను కలుపుకుని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

మొక్కజొన్నను ప్రభుత్వమే కొనాలని ధర్నా

ప్రజాశక్తి-గంపలగూడెం: రైతులు పండించిన మొక్కజొన్నను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం గంపలగూడెం మండలం కనుమూరు ఆర్బికే కేంద్రం వద్ద ధర్నా చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు మాట్లాడుతూ దళారులు కేవలం రూ.1500 మాత్రమే అడుగుతున్నారని, ప్రభుత్వ మద్దతు ధర 1900 రూపాయల వరకు ఉందని తెలిపారు. ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు చెరుకు వీరారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో మొక్కజొన్న

అత్యధికంగా సాగు చేశారని, దీనిని ప్రభుత్వం కొని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జానపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నెమలి ఆలయంలో వేలం పాటలు

ప్రజాశక్తి-గంపలగూడెం: నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల దాదాపు 28 గదుల నిర్వహణకు వేలంపాట నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి పి మోహన్‌రావు, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, బర్రగూడెం దేవస్థానం అధికారుల సమక్షంలో వేలం నిర్వహించినట్లు స్థానిక ఈవో దాసరి శ్రీరామవరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ, సర్పంచ్ డి.రామకృష్ణ పాల్గొన్నారు.

11 మందికి కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి-వత్సవాయి: కొమరగిరి ట్రస్ట్, చిన్న అవుటుపల్లి పిన్నమనేని సిద్ధార్థ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మక్కపేట శ్రీ సాయి సెంచరీ హైస్కూల్ నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 80 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 11 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి పిన్నమనేని సిద్ధార్థ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బస్‌లో తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, ప్రతినిధులు కొమరగిరి సవిత, శోభ రుక్మిణి బండారు, డాక్టర్స్ జాహ్నవి, పవన్, రాఘవ పాల్గొన్నారు.

మేడూరు సచివాలయం సందర్శన

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని మేడూరు సచివాలయాన్ని మంగళవారం స్థానిక ఎంపీడీవో వైపి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో కొనసాగుతున్న బయోమెట్రిక్, ఈ సేవ సర్వీసులు, ఆయుష్మాన్ భారత్ సర్వే, సేవలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేయవచ్చునని డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మహాభాష తెలిపారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కొండపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శ్రామికనగర్‌లో పారిశుధ్య కార్యక్రమాన్ని మహాభాష ప్రారంభించి మాట్లాడుతూ అందురూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. డ్రైన్లలో దోమలు పెరుగకుండా జాగ్రత్త వహించాలన్నారు. పురుగు పుట్రా చేరకుండా వ్యర్థాలు పొదలను తొలగించుకోవాలన్నారు. ప్రతి పౌరుడు గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ గుంజ శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు నాగుల్‌మీరా మస్తాన్‌వలీ, జాఫర్‌సాదిక్, హైకోర్టు న్యాయవాది బి సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు సురేష్‌కు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈనెల 22, 23 వైజాగ్ ఆంధ్ర యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ కాంపిటీషన్స్ లో జగ్గయ్యపేట పట్టణం 22 వ వార్డు మిట్టగూడెంనకు చెందిన 22 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్

గొట్టే నాగరాజు కుమారుడు గొట్టే సురేష్ పాల్గొని 83 కేజీల విభాగంలో రెండవ స్థానం సిల్వర్ మెడలను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా సురేష్ టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ సురేష్ ను అభినందించి రాష్ట్రస్థాయి నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ సందర్భంగా సురేష్ తన కోచ్ లు డి దినేష్, ఎస్ కొండ లకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు, కర్ల జోజి, నంబూరి శ్రీనివాసరావు, రాటకొండ శేషగిరి, ఎనికె గోపి యాదవ్, దూబన సైదులు తదితరులు పాల్గొన్నారు.

రామానుజాచార్యుల జయంతోత్సవం

ప్రజాశక్తి-భవానీపురం: చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ రాష్ట్ర సంఘ కార్యాలయంలో మంగళవారం సమతావాది భగవత్ శ్రీ రామానుజాచార్యుల 1006వ జయంతోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత రామానుజాచార్యుల చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు టి.శోభనాద్రి, గౌరవ అధ్యక్షులు టి.ఎం.సూరి, రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.యశోద శేషగిరిరావు, కోశాధికారి ఎస్.శ్రీనివాస్‌సూరి, ఉమ్మడి కష్ణా జిల్లా సంఘం అధ్యక్షులు టి.పూర్ణయ్య, టీ త్రినాథ్, కే.భవాని తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఉపాధి హామీ పథకం పనుల చేస్తూ గుండె పోటుతో కూలీ మృతిచెందిన సంఘటన మండలంలోని కృష్ణారావుపాలెంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కోట జయరాజు (51) తోటి కూలీలతో పాటు ఉదయం ఏడు గంటలకు ఉపాధి

పనులకు వెళ్లాడు. పనిచేస్తున్న ప్రదేశంలోనే ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలి పడిపోయాడు. వెంటనే సహచర కూలీలు అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గ మధ్యలోనే మృతిచెందాడు. ఆయనకు భార్య, ముగ్గరు పిల్లలు ఉన్నారు. జయరాజు కుటుంబానికి ఉపాధి హామీ పథకం నుండి వచ్చే రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పానెం ఆనందరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యుద్ఘాతంతో కూలీ మృత్యువాత

ప్రజాశక్తి-వత్సవాయి: అంతరాష్ట్ర కూలీ విద్యుద్ఘాతంతో మృతిచెందిన సంఘటన మండలంలోని మంగోల్లు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. గండ్రాయి గ్రామంలో గేదెలు కాపరిగా జీవనం సాగిస్తున్న అంతరాష్ట్ర కులీ సోమవారం రాత్రి సమయంలో గేదెలు షేడ్‌కి దగ్గరగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. వత్సవాయి ఎస్‌ఐ అభిమన్యు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-తిరువూరు: స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. రెవెన్యూ డివిజనల్ అధికారి అదేశముల మేరకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య తెలిపారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
బుధవారం 26 ఏప్రిల్ 2023

బిజెపికి చరమగీతం పాడండి : సిపిఎం, సిపిఐ

ప్రజాశక్తి - మొవ్వ

సంక్షేమం, సామాజిక న్యాయాన్ని ప్రజలకు దూరం చేస్తున్న నిరంకుశ, మతోన్మాద బిజేపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు పిలుపునిచ్చారు. సిపిఎం, సిపిఐ సంయుక్తంగా చేపట్టిన 'బిజెపిని సాగనంపుదాం...దేశాన్ని కాపాడుకుందాం' ప్రచారభేరిలో భాగంగా మొవ్వ మండలం కోసూరులో బహిరంగ సభ మంగళవారం జరిగింది. ఆర్.రఘు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పార బట్టారు. చెత్తతో సహ అన్నిరకాల పన్నుల భారాలను ప్రజలపై మోపిన బిజెపి ప్రభుత్వం అదేసమయంలో సంపన్న, కార్పొరేట్ వర్గాలకు ప్రోత్సాహకాల పేరుతో రూ.లక్షల కోట్లు సబ్సిడీలుగా అందిస్తోందని ఎద్దేవా చేశారు. సిపిఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి టి.తాతయ్య మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రతిఒక్కరూ సన్నద్ధులై ఉండాలని సూచించారు. బిజెపి మతోన్మాదం, ఆర్‌ఎస్‌ఎస్ ఉన్మాద చర్యలపై జాగురూకతతో ఉండాలని ప్రజలకు సూచించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ నాయకులు కాకి రాజశేఖర్, పెదముత్తేవి సంసోను, బసవయ్య, దగాని సంగీతరావు,మేల్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రచారభేరి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఉదయం నిడుమోలు గ్రామంలో కరపత్రాలు పంపిణీచేశారు.

మాట్లాడుతున్న ఆర్.రఘు

మాట్లాడుతున్న ఎం.హరిబాబు

మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

కరపత్రాలు పంపిణీచేస్తున్న నాయకులు

రాజ్యాంగంపై బిజెపి దాడులు

ఉయ్యూరు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తోందని సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు విమర్శించారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రచార భేరి ఉయ్యూరులోని ఐదో వార్డులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఫాసిస్టు ధోరణిలో బిజెపి పాలన సాగుతోందన్నారు. సమాఖ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా బిజెపి ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయటం ద్వారా వాటిని ప్రయివేటు, కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు బిజెపి పాలకులు నిస్సిగ్గుగా ప్రయత్నిస్తున్నారన్నారు. కార్మిక చట్టాలను సవరించి లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శివ నాగేంద్రం, ప్రజా సంఘాల నాయకులు తెల్లాకుల బాజీ బాబు, సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్, మండల కమిటీ సభ్యుడు నిమ్మది గోపాల్, ప్రశాంతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

గుడివాడ : దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే బిజెపి ప్రభుత్వ చర్యలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని వామపక్షాల నాయకులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్.సి.పి రెడ్డి విమర్శించారు. మంగళవారం రాత్రి స్థానిక పెద్దఎరుకపాడులోని కమ్యూనిటీ హాలు వద్ద 'ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని తరిమి కొట్టాలి' పేరుతో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. ఈ సందర్భంగా గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్.సి.పి రెడ్డి మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్యాస్, పెట్రోల్, డీజిల్‌పై సెస్ రూపంలో రూ.13 లక్షల కోట్లు వసూలు చేశారన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి తొమ్మిదేళ్లుగా ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వామ పక్షపార్టీల నాయకులు, వార్డు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఇసుక మాఫియాదే రాజ్యం

టిడిపి పామర్రు ఇన్చార్జి వర్ల కుమార్‌రాజా

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియానే రాజ్యమేలుతున్నాయని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా విమర్శించారు. పమిడిముక్కల మండలంలోని వీరంకి గ్రామంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన తీవ్ర అధ్వానంగా మారిందన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని విమర్శించారు. ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వం వద్ద లేదన్నారు. ప్రజా సంక్షేమం మెరుగ్గా జరగాలంటే తెలుగుదేశాన్ని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ కార్యదర్శి దోవా వేణు, కొల్లూరు బాబ్జి, తలశిల రమణ, కాసాని రాంబాబు, పర్వేజ్, దుప్పలపూడి శంకరరావు, లక్ష్మీనారాయణ, నాదెళ్ల సుబ్రహ్మణ్యం, లింగమనేని బాబూరావు, వీరంకి గ్రామ టిడిపి అధ్యక్షులు వీరంకి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ రోగికి రూ.2.25 లక్షల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటశాల మండలం పాపవినాశం గ్రామానికి చెందిన నెరుసు ఉమాకాంత్ (23) రెండు కిడ్నీలు పాడయ్యాయి. వాటిని మార్పిడి చేయటం తప్పనిసరి అని డాక్టర్లు తెలిపారు. కొడుకుని బ్రతికించుకోవడం కోసం అతని తల్లి తన కిడ్నీని దానం చేయటానికి సిద్ధపడింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి ఆకిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు అవసరమైన ఖర్చు భరించే స్థితిలో లేక ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తుండగా ఘంటశాల మండలం తెలుగురావుపాలెం గ్రామానికి చెందిన గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుత్తికొండ కళ్యాణ్ స్పందించి, తమ ట్రస్ట్ ద్వారా తన శ్రేయోభిలాషులు, మిత్రులు, సోషల్ మీడియా మిత్రులు అందరినీ కలుపుకొని, వారందిరి సహాయసహకారాలతో సేకరించిన మొత్తం రూ.2.25 లక్షలను అందజేశారు. ఈమొత్తాన్ని కళ్యాణ్ స్వయంగా విజయవాడలోని కేపిటల్ హాస్పిటల్‌కి వెళ్లి చెల్లించటంతో మంగళవారం విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమే : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

టిడిపి అధికారంలో ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిపై ఆ పార్టీ నాయకులు వైసిపి వారికి సెల్ఫీ ఛాలెంజ్‌లతో సవాల్ విసిరారు. అవనిగడ్డలో 2018లో ఆరు నెలల్లో అవనిగడ్డ తహశీల్దార్ కార్యాలయం నూతనంగా రూ.90 లక్షలతో నిర్మించి పూర్తి చేశామన్నారు. అప్పటికే 98 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 2 శాతం పనులు వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లకాలంలో పూర్తిచేయలేకపోయిందన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో నేడు పెంకులు ఊడి మనుషుల మీద పడుతున్న సరే అందులోనే అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణ చేయాల్సివస్తోందన్నారు. వైసిపి ప్రభుత్వానికి తహశీల్దార్ కార్యాలయం మిగిలిన పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురాగలిగే దమ్ము ఉన్నదా అంటూ సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్, పార్టీ నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ్, బర్మా శ్రీనివాసరావు, యలవర్తి చిన్న, విశ్వనాథుని మురళి, మొగల్, చెన్ను బాబురావు, మెగావత్ గోపి, దాసినేని సాంబయ్య, యాసం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనం వద్ద సెల్ఫీ దిగుతున్న టిడిపి నాయకులు

క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం : సిఐ

ప్రజాశక్తి-మోపిదేవి

వేసవి కాలంలో క్రికెట్ పోటీల నిర్వహణ అభినందనీయమని చల్లపల్లి సిఐ భీమేశ్వర రవికుమార్ అన్నారు. మండల కేంద్రమైన మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను రవికుమార్, సర్పంచ్ నందిగం మేరీ రాణీ లు మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఎంకెపి ఆటో ఫైనాన్స్ నిర్వాహకులు మలిశెట్టి శ్రీనివాసరావు, శ్రీ సాయి మేఘన చికెన్ సెంటర్ నిర్వాహకులు, ఎంపీటీసీ సభ్యులు కారుమూరి శివ నాగరాజు ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్లమెంటును రవికుమార్ ప్రారంభించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో మొదటి రోజైన మంగళవారం విజయవాడకు చెందిన ఎన్.ఎస్.కె క్రికెట్ అకాడమీ, రేపల్లెకు చెందిన ఫైర్ బాల్స్ జట్టులు తలబడ్డాయి. రంగిశెట్టి శ్రీనివాసరావు, మోపిదేవి శివకుమార్ లు ఎంపైర్ లుగా వ్యవహరించారు.పోటీలను క్రీడాకారుడు యడ్ల ప్రసాద్ పర్యవేక్షించారు. తొలుత పోటీలను ప్రారంభించిన సిఐ రవికుమార్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.టాస్ గెలిచిన విజయవాడ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. పోటీల్లో పాల్గొనదలచిన జట్లు పేర్లు నమోదు చేసుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సిహెచ్ పద్మ, గ్రామ ప్రముఖులు నందిగం అభిషేకరావు, పి.ఇ.టి గరికిపాటి మారుతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

బిసిలను దగా చేసిన వైసిపి ప్రభుత్వం

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సంక్షేమ పథకాలను రద్దు చేసి బీసీలను దగా చేసిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు బీసీలంతా ఐక్యం కావాలని టిడిపి బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర కోరారు. మంగళవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సగర, ఉప్పర, ముదిరాజ్, సూర్యబలిజ సాధికార కమిటీ సభ్యుల శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. నాలుగు సంవత్సరాలుగా జగన్ రెడ్డి పాలనలో బీసీలు అత్యంత దుర్భరమైన పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారన్నారు. 56 కార్పొరేషన్ల పేరుతో హడావుడి చేసి, ఛైర్మన్లు, డైరెక్టర్లను నియమించినట్లు చెబుతున్న జగన్ రెడ్డి ఆయా కార్పొరేషన్ల ద్వారా ఎంత ఖర్చు చేశారన్న ప్రశ్నకు ఎందుకు సమాధానం చెప్పడం లేదన్నారు. బీసీలకు చెందిన 28 పథకాలు రద్దు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా పథకాలు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వ హయంలో బీసీల కోసం నిధులు మంజూరు చేసి, పనులు ప్రారంభించిన బీసీ భవన్స్, కమ్యూనిటీ హాల్స్, దోబీ ఘాట్స్, సొసైటీ బిల్డింగ్స్‌ను నాలుగేళ్లుగా పూర్తి చేయకుండా పాడుబెట్టారన్నారు. విదేశీ విద్య, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, స్టడీ సర్కిల్స్, పెళ్లి కానుకలు, ఆదరణ వంటి పథకాలన్నీ రద్దు చేసి దగా చేశారన్నరన్నారు. బీసీలను ఇంకా ఓటర్లుగానే చూస్తూ, వారి దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా చేస్తున్న జగన్ రెడ్డిని సాగనంపే వరకు తెలుగుదేశం పార్టీ, బీసీ విభాగం అలుపెరుగక శ్రమిస్తుందన్నారు. ఎన్నికలకు ఎంతో సమయం లేదనీ, జగన్ రెడ్డి అరాచకాలను గడపగడపకూ వివరించాలన్నారు. టిడిపి నాలెడ్జి సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ జగన్ రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు రద్దు చేసి వారు రాజకీయంగా ఎదగకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి,సగర సాధికార కమిటీ కన్వీనర్ జంపన శ్రీనివాస్, ముదిరాజ్ సాధికార కమిటీ కన్వీనర్ పి.ఎల్ రావు, సూర్య బలిజ సాధికార కమిటీ కన్వీనర్ రాళ్ల కొట్టు రాము, విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ కోఆర్డినేటర్ కనకాచారి సహా తెలుగుదేశం పార్టీ సాధికార కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి పాలనలో భవిష్యత్తు అంధకారం

ప్రజాశక్తి-భవానీపురం: కేంద్రంలోని బిజెపి పాలనలో దేశ భవిష్యత్తు అంధకారంగా మారిందని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు అన్నారు. సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారభేరి కార్యక్రమంలో మంగళవారం భవానీపురం బ్యాంక్ సెంటరు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన హక్కులకు తూట్లు పొడుస్తుందన్నారు. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారన్నారు. పార్లమెంట్లో అదానీ అంశంపై సమాధానం చెప్పమన్నందుకు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడంతో పాటు, నివాసం కూడా ఖాళీ చేయటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ప్రజా సంపదను కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, తూనం వీరయ్య, బుద్దే రాజ, ఓర్సు భారతి, చింతాడ పార్వతి, దుర్గాసి రమణమ్మ, డి పుష్ప, ఎం.సాయికుమార్, టి.పూర్ణయ్య, బి.రవి కుమార్, ఎర్రసాని జోసఫ్,

భవానీపురంలో...

రంగారావు, సిపిఎం నాయకులు ఇ.వి.నారాయణ, ఎస్.సుబ్బారెడ్డి, బి.ఆదేశ్వరావు, శంకర్, కె. సూరిబాబు, కష్టారెడ్డి, వెంకట్రావు (చౌదరి), మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎ.కొండూరు: సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి కోడూరు, మారేపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, సిపిఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్, ఎస్‌కె కరీముల్లా, సిపిఎం నాయకులు

పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మి రెడ్డి, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని మంగొల్లు గ్రామంలో ప్రచారభేరి నిర్వహించారు. గ్రామంలో బస్సు స్టాండ్ సెంటర్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం, ఎలిమెంటరీ స్కూలు, లైబ్రరీ సెంటర్, మాజీ సర్పంచ్ బజారు, ఎస్సీ కాలనీ, మసీదు సెంటర్ అంబేద్కర్ సెంటర్, వీఆర్వో కార్యాలయం మీదుగా గ్రామంలో తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బి.రాము, కనకపూడి పటేల్, గ్రామ కార్యదర్శి దేవినేని లక్ష్మీనారాయణ, అన్నేపాక ఏసోబు, కరిసే రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరువూరు: సిపిఎం, సిపిఐ చేపట్టిన ప్రచారభేరి మంగళవారం అక్కపాలెం, మునుకుళ్ల, రాజుగూడెం, పెద్దవరం గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు, నాయకులు ఎం.ప్రభాకరరావు, సిపిఐ నాయకులు చిలుకూరి వెంకటేశ్వరరావు, నాగుల మీరా, వన మాలి, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో...

వత్సవాయిలో...

నర్సుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రాష్ట్రంలో నర్సుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజులా దేవి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరసింహంను కలిసి మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా మంజుల మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో ముగ్గురు మాత్రమే నడుస్తున్న సెంటర్స్‌లో ఇంకొక స్టాఫ్ నర్సుని అపాయింట్‌మెంట్ చేయాలన్నారు. నాలుగు నెలలుగా ఏర్పడిన మూడు కొత్త హాస్పటల్స్‌లో జీతాలు రాలేదని , వెంటనే ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అసోసియేషన్ ఎన్నికలు తేదీని ప్రకటించి డిఎంఇ నుండి ఇంకొక గ్రూప్ వన్ ఆఫీసర్‌ను ఎలక్షన్ అధికారిగా నియమించాలన్నారు నర్సుల ప్రమోషన్లు కూడా వెంటనే చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ నర్స్ రోజ్‌కుమారి, అరుణ, లక్ష్మీ, తులసి, స్వర్ణలత, పెర్సి, స్టాఫ్ నర్స్ కళ్యాణి, సబ్బా, అనుపమ, స్రవంతి, అంజలి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

328 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నులకపేట చైతన్య తపోవన్ 26వ వార్షికోత్సవం సందర్భంగా ఎం.జె.నాయుడు హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు హాస్పటల్ గౌరవ ఛైర్మన్ వావిలాల రజనీకాంత శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈవైద్య శిబిరంలో ఎముకలు, కీళ్ళు, నరాలు, కండరాల సమస్యలపై 328 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందచేసినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హాస్పటల్ వైద్యులు డాక్టర్ రవితేజ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఉద్యోగుల ఉద్యమానికి దూరం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఉద్యోగుల ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ టైపిస్టు కం కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం దూరమని సంస్థ

అధ్యక్షులు జ్యోతుల సూర్యబాబు తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని సంస్థ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాగానే మధ్యవర్తిత్వం, దళారీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ అనే ఒక ప్రభుత్వ రంగ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. దీని ద్వారా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకువచ్చి ప్రతి నెలా జీతాలు చెల్లిస్తున్నారన్నారు. కాబట్టి ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే ఆందోళనలకు తమ సంస్థ దూరంగా ఉంటుందని ప్రకటించారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-వీరులపాడు: ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం యస్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సి హెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పొన్నవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను మంగళవారం వారు పరిశీలించి మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టం ఒక వరం లాంటిదన్నారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి పూనుకుందన్నారు. అందులో భాగంగానే సమ్మర్ అలవెన్స్‌ను, అదనపు వేతనాలను రద్దు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలను, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని కోరారు.

ఐడిజెఎస్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: దళిత జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అంతర్జాతీయ దళిత జర్నలిస్టు నెట్‌వర్క్ (ఐడిజెఎస్) కృషి చేస్తుందని ప్రముఖ కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, ఐడిజెఎస్ ఛైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య అన్నారు. మంగళవారం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్లో ఐడిజెఎస్ ఏపీ చాప్టర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ కేలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర నూతన అడ్‌హక్ కమిటీని లక్ష్మయ్య ఎంపిక చేశారు. రాష్ట్ర అధ్యక్షులుగా నానాజీ, సాధారణ కార్యదర్శిగా పి.సురేంద్ర, కోశాధికారిగా మోజెస్, ఉపాధ్యక్షులుగా ఎస్ఎస్‌వి భాస్కర్, విజయ్‌కుమార్, ఎమ్మార్ బాబు, సహాయ కార్యదర్శులుగా పి సత్యనారాయణ, జి. శోబన్‌బాబు, ఎం.శివాజీలతో పాటు గౌరవ సలహాదారులుగా బి. నగేష్, నాగార్జునను నియమించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారులు ఉప్పులేటి దేవీప్రసాద్, వర్రప్రసాద్, స్నేహాటీవీ ఛైర్మన్ డాక్టర్ కె శివ భాగ్యరావు, ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ అధారిటీ సీజీఎం డాక్టర్ విజయ్‌మోహన్, బీఎస్ఎన్ఎల్ ఆపరేషన్స్ అధికారి దుంగ రత్నప్రదీప్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి మేళం భాగ్యరావు, కాపునాడు అధ్యక్షులు గాళ్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కొత్త రుచులతో పది పిజ్జాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అత్యంత ప్రజాదరణ పొందిన పిజ్జా కంపెనీ పిజ్జా హట్ వివిధ రకాల రుచులతో పది కొత్త పిజ్జాలను పరిచయం చేసినట్లు సంస్థ ప్రతినిధి కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. బీజీ కంఫర్ట్ ఫుడ్ లేదా ఉల్లాసకరమైన స్పైసీ కిక్, ఏదైనా సరా వినియోగదారులకు టేస్ట్ బడ్స్‌ని మాత్రమే కాకుండా వారికి ఇష్టమైన విధంగా అందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మూడ్ బదలే, పిజ్జా బదలే ప్రచారంతో వివిధ రకాలైన పిజ్జాలను అన్ని పిజ్జా హట్ షోరూమ్‌లలో అందిస్తున్నామని తెలిపారు. కేవలం రూ.299కే రెండు పర్సనల్ పాన్ పిజ్జాస్ డైన్ ఇన్, టేక్ అండ్ హోమ్ డెలివరీ సదుపాయం కూడా అందిస్తున్నామని తెలిపారు.

చిన్న సంస్థలకు ట్యాలీ సొల్యూషన్స్ ప్రోత్సాహం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థల నిర్వహణకు తగిన విధంగా సహకారాన్ని అందించే ట్యాలీ సొల్యూషన్స్ సంస్థ ఎంఎస్ఎంఈ మూడవ ఎడిషన్ ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎస్.ఆర్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా ట్యాలీ సొసల్యూషన్స్ సంస్థ చిన్న, మధ్య తరహా సంస్థలకు ఆర్థిక వ్యాపార వ్యవహారాలకు తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండి సంస్థ అభివృద్ధికి తగు సూచనలను అందిస్తుందన్నారు. చిన్న నగరాలు, మధ్య తరహా నగరాలకు కూడా ఈ సంస్థ తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తుందని పేర్కొన్నారు.

కొండారెడ్డికి ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్
కరోనా సమయంలో ఎంతో మందిని ఆదుకున్న తెలుగు కళా సమితి ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి కొండారెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం ప్రదానం చేసినట్లు తెలిపారు. మంగళవారం నాడు గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఉగాది పురస్కారాలు - 2023 కార్యక్రమంలో తనకు అవార్డును అందించినట్లు తెలిపారు. సేవా రంగానికి తనకు పురస్కారం లభించిందన్నారు. ఈపురస్కార కార్యక్రమంలో ఈకార్యక్రమంలో తెలుగు, సంస్కృత అకాడమి అధ్యక్షురాలు లక్ష్మీపారతితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారని తెలిపారు.

1 నుండి చెస్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్
ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ ఆధ్వర్యంలో వికలాంగులకు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత సమ్మర్ చెస్ కోచింగ్ మే 1వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ అధినేత పి.రేణుకా ఒక ప్రకటనలో తెలిపారు. మే ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు చెస్‌లో నిపుణులైన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ సంస్థబ్రాంచీలైన మారుతీనగర్, సింగ్‌నగర్, సత్యనారాయణపురం, భవానీపురం, వన్‌టౌన్, పోరంకిలో శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 9700775220 లేదా 9247153387 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

పెన్నులు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సమాజంలోని పేదలు వృద్ధులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలతో పాటు దాతలు ముందుకు రావాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ అన్నారు. జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఆడబాల కృష్ణాజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీనగర్ కాలనీలోని అజయ్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను మంగళవారం పంపిణీ చేశారు. అలాగే వాంబేకాలనీలోని అమ్మ ప్రేరణ ఆదరణ వృద్ధాశ్రమంలోని పేద మహిళలకు చీరలు, పండ్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోతిన మహేష్‌తో పాటు, జనసేన తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు అమ్మిశెట్టి వాసు, బొలిశెట్టి వంశీకృష్ణ పాల్గొని పేదలకు అందచేశారు. ఈసందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవరచుకోవాలని అన్నారు. ముఖ్యంగా పార్టీ నాయకులు కృష్ణాజీ జన్మదినోత్సవం సందర్భంగా పేద వారికి ఉపయోగపడటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడబాల సత్యనారాయణ, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

వారంలో నాలుగు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వారంలో నాలుగు రోజులు పాటు జిల్లాస్థాయి నుండి సచివాలయ ఉద్యోగి వరకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి వివిధ శాఖల జిల్లా, మండల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి

గృహనిర్మాణం, రీసర్వే, స్పందన గ్రీవెన్స్, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణం, రీసర్వే వంటి ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలు నూరుశాతం సాధించటానికి సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రీసర్వే, గృహ నిర్మాణం, రెవెన్యూకు సంబంధించి స్పందన గ్రీవెన్స్, జగనన్నకు చెబుదాం, వేసవిలో తాగునీటి సరఫరా తదితర కార్యక్రమాలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నూరుశాతం సాధించాలన్నారు. ప్రతి కార్యక్రమానికి సంబంధిత అధికారులు సమన్వయంతో లక్ష్యాలు సాధించాలన్నారు. కలెక్టర్ నుండి సచివాలయ ఉద్యోగి వరకు అధికారులు వారంలో నాలుగు రోజులపాటు క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరిగా జరపాలని, ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు పర్యవేక్షించాలన్నారు. రెవెన్యూ సంబంధిత సేవలకు సంబంధించి మ్యుటేషన్స్, కరెక్షన్స్, ఆదాయ, కుల, జనన ధృవపత్రాలు జారీ విషయంలో ఎక్కడా ఫిర్యాదులు రాకూడదన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందించే సేవలకు సంబంధించిన గ్రీవెన్స్ నిర్దేశించిన గడువులోగా తప్పనిసరిగా పరిష్క రించాలని, గడువుదాటినవి పెండింగ్ రేపటిలోగా క్లియర్ చేయాలన్నారు. ఇకపై గడువు దాటినవి పెండింగ్ ఉంటే చార్జి మెమోలు జారీచేస్తామన్నారు. అధికారులు మనస్సు పెట్టి ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ తయారుచేయాలన్నారు. తాగునీటి పథకాలు తనిఖీలు నిర్వహించి సమస్యలు గుర్తించి రిపోర్ట్ చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. రీసర్వేలో భాగంగా సర్వే పనులు, సరిహద్దు రాళ్లు ఏర్పాటు అంశంలో నూరుశాతం లక్ష్యాలు సాధించాలన్నారు. రోవర్స్ అన్ని పనిచేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా సమస్య ఏర్పడితే వెంటనే రిపోర్ట్ చేసి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యశాఖకు సంబంధించి ఫిష్ రిటైల్ అవుట్లెట్స్ ఏర్పాటు అంశం కలెక్టర్ సమీక్షిస్తూ మత్స్యకారులు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో రిటైల్ అవుట్లెట్స్ ఎక్కువగా ఏర్పాటు చేసుకొనేలా చూడాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే మత్స్యశాఖ హెచీఓడీ దష్టికి తీసుకువెళ్లాలన్నారు. గృహ నిర్మాణ ప్రగతి కలెక్టర్ సమీక్షిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 3.75 లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేయాలనే లక్ష్యానికి (ఉగాది లక్ష్యం) అనుగుణంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 14,895 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం కాగా, ఇప్పటి దాకా 14,340 పూర్తి చేసి 96.27 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. బిలో బేస్మెంట్ లెవెల్ స్థాయిలో ఉన్న గృహాలు బేస్మెంట్ లెవెల్ స్థాయికి తీసుకెళ్లటానికి కృషి చేయాలన్నారు. గృహనిర్మాణ లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసిన మొత్తాలు నిర్మాణానికే వినియోగించేలా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు, భూ ఆక్రమణలు జరిగినట్లు తెలిస్తే వెంటనే సంబంధిత అధికారులు స్పందించాలన్నారు. కళాశాలలు, పాఠశాలలు తరచూ సందర్శించాలని డీఈఓకు సూచించారు. ఎనీమిక్ కిశోర బాలికల్లో అనీమియా నివారించేందుకు ఈనెల 28న ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, గృహనిర్మాణ శాఖ పీడీ జివి. సూర్యనారాయణ, కేఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్ట బి. శివనారాయణ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ చైతన్య, సీపీఓ వై. శ్రీలత, డిఈఓ తహేరా సుల్తానా, డిఎంఅండ్ హెచ్ ఓ డా. గీతాబాయి, డిఆర్డిఏ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్ల సేవలు అభినందనీయం : కాకొల్లు

ప్రజాశక్తి-గుడివాడ

వెనిగండ్ల రాము సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకొల్లు భస్మాకరరావు అన్నారు. మంగళవారం వెనిగండ్ల కార్యాలయంలో ఆయన కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భస్మాకరరావు మాట్లాడుతూ ఎన్ఆర్ఐ వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

కళ్లజోళ్లను పంపిణీచేస్తున్న కాకొల్లు భస్మాకరరావు

ఉన్నత విద్యను అభ్యసించిన రాము పుట్టిన ప్రాంతానికి సేవ చేయటం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. పేదలను ఉద్ధరించాలన్న ఆలోచన చాలా గొప్పదన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను వెనిగండ్ల రాము మరిన్ని నిర్వహంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరారావు, సర్పంచ్‌లు రాధాకృష్ణ, కైలే సుబ్బారావు, నాయకులు గుత్తా చంటి, ప్రభాకర్‌రెడ్డి, చిట్టిబాబు, శివాజీ, ఏసుపాదం, జోన్స్ దయానందం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు)

ఉంగుటూరు మండలంలో అంగన్ వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐసిడిఎస్ సిడిపిఒ ఒక ప్రకటనలో తెలిపారు. మినీ అంగన్వాడి కార్యకర్త పోస్ట్ లంకపల్లి -1 (ఓ.సి మహిళ), అంగన్వాడీ సహాయకులు పోస్ట్ ఎలుకపాడు -1 (ఓ.సి మహిళ) , 21 నిండి 35 సంవత్సరాలోపు స్థానికులు అర్హులని పేర్కొన్నారు. మే ఒకటో తేదీ కల్లా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ వర్తింపచేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

అంగన్వాడీ ఉద్యోగులకు ఇఎస్ఐ, పిఎఫ్‌తోపాటుగా గ్రాట్యుటీ వర్తింప చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకురాలు సువర్ణలత రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. స్థానిక సిఐటియు శ్రామిక భవనంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నో పోరాటాల తర్వాత అంగన్వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్‌లో గ్రాడ్యుటీ చెల్లించాలని గతేడాది ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పేర్కొన్నారు. అయినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఏమాత్రం స్పందించకపోవటం దారుణమన్నారు. సిఐటియు కార్యదర్శి బాలగంగాధర్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు రాష్ట్రప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. అనంతరం ఉయ్యూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చిన్నారి, శివకుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు

రక్తదానం చేసి మరొకరి ప్రాణం కాపాడే వారితో పాటు రక్తదానంపై అవగాహన కల్పించి రక్తదాతల వివరాలు సేకరించి రక్తం అవసరమైన వారికి దాతల చిరునామా తెలియజేస్తూ సేవలందించడం అభినందనీయమని సంఘ సేవకురాలు, ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు నర్రా సుధారాణి అన్నారు. ఉయ్యూరుకు చెందిన యునైటెడ్ బ్లడ్ అవేర్నెస్ వెల్ఫేర్ కన్వీనర్ వీరంకి శివాజీకు రూ. 10వేల ఆర్థికసాయం మరో సంఘ సేవకురాలు అన్నేరాణి, ఎన్ఆర్ఐ సుష్మతో కలసి సోమవారం స్థానిక నాగళ్లరాజేశ్వరమ్మ, జానకిరామయ్య విజ్ఞాన కేంద్రంలో అందజేశారు. ఈసందర్భంగా సుధారాణి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ, అవగాహనతోపాటు దాతల వివరాలు సేకరించి అవసరమైన వారికి తెలియజేస్తూ సమాజసేవకు తనకు తోచిన విధంగా సేవలందిస్తున్న శివాజీని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తమ వంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.

వైసిపి పాలనపై ప్రజల్లో అసంతృప్తి : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి

రాష్ట్రంలో వైసిపి పాలనలో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా

శుభకార్యంలో పాల్గొన్న వర్ల కుమార్‌రాజా

అన్నారు. పెదపారుపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ గారపాటి నాగబాబూరావు శ్రీలక్ష్మి మనవడి అన్నప్రాసన్న వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. టిడిపి పెదపారుపూడి మండల అధ్యక్షులు చలసాని రమేష్, పార్టీ కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, నత్తా వాణి, తోట్లవల్లూరు మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ్, గుడపాటి గిరిబాబు, నాగదేశీ విజయ్ ప్రకాష్, కలపాల కిషోర్, సజ్జా శివయ్య, గొరిపర్తి రవి, గోగం రామారావు, దానబోయన వెంకట నారాయణ, చిలక ధనరాజు, కొల్లి రామచంద్రరావు, సాయిల నాగమల్లేశ్వరావు, సాయిల వాసు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగపురం సర్పంచ్‌కు ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని 19 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రజలకు 9 రకాల సదుపాయాలు కల్పించడంలో నాగపురం పంచాయతీ ఉత్తమ పంచాయతీగా

ఎంపిపి గోగం సరేష్ నుంచి ఉత్తమ పురస్కారాన్ని అందుకుంటున్న సుబ్రహ్మణ్యం

ఎంపికైంది. సర్పంచి నాగదేసి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు, అధికార యంత్రాంగం సమన్వయంతో ఎనిమిది రకాల సదుపాయాలు గ్రామ ప్రజలకు అందించినందుకు గాను ఉత్తమ పురస్కార ప్రశంసా పత్రాన్ని పెదపారుపూడి ఎంపీపీ గోగం సురేష్ చేతుల మీదుగా అందజేశారని పెదపారుపూడి ఇఒపిఅండ్ ఆర్డి ఎం.నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంట్రప్రగడ, పాములపాడు పంచాయతీలకు ద్వితీయ స్థానం వచ్చినందుకు ఆయా సర్పంచులు అప్పికట్ల ఆశాజ్యోతి, ప్రత్తిపాటి హర్షవర్ధన్లకు ఎంపీపీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ. సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కిశోర్‌బాబుకు వంశీ నివాళి

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్‌జంక్షన్)

బాపులపాడు మండలం మడిచర్ల గ్రామ వైసిపి అధ్యక్షులు కనికంటి కిశోర్‌బాబు ఇటీవల మరణించారు. గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ మంగళవారంనాడు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీ కిశోర్‌బాబు కుటుంబానికి ఎప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

కిశోర్‌బాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ వల్లభనేని వంశీమోహన్

విశ్రాంత సీనియర్ జర్నలిస్టులను గౌరవించడం సంప్రదాయం

సిఆర్ మీడియా అకాడమి చైర్మన్ కొమ్మినేని

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

జర్నలిస్టుగా పనిచేసి, విశ్రాంత జీవనం గడుపుతున్న సీనియర్ జర్నలిస్టులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి ఇంటికే వెళ్లి గౌరవిస్తున్నామని సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కాసరనేని వారి పాలెం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ పెద్ద వరప్రసాద్‌తో కలిసి మంగళవారం విశ్రాంత సీనియర్ జర్నలిస్ట్ గారపాటి ఉపేంద్రబాబును కలిశారు. అనంతరం కొమ్మినేని శ్రీనివాసరావు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కొమ్మినేని మాట్లాడుతూ నాటికాలం జర్నలిజం విలువలు నేటి తరానికి స్ఫూర్తి నివ్వాలని, అందుకు సీనియర్ పాత్రికేయుల్ని గౌరవించడం సంప్రదాయంగా భావిస్తున్నామని అన్నారు. గారపాటి ఉపేంద్ర బాబు, పద్మ దంపతులను రాష్ట్ర ప్రభుత్వం తరపున మీడియా అకామడీ చైర్మన్ కొమ్మినేని శాలువాతో సత్కరించి, మెమెంటోను అందచేశారు. జర్నలిజం రంగంలో సుదీర్ఘ కాలం పని చేసి స్వగ్రామంలో కాలం గడుపుతున్న తమను రాష్ట్ర ప్రభుత్వం మీడియా అకాడమీ ద్వారా గుర్తించి, గౌరవించినందుకు వెటరన్ జర్నలిస్టు గారపాటి ఉపేంద్ర బాబు కతజ్ఞతలు తెలిపారు. సుమారు 40 సంవత్సరాల సుదీర్ఘ కాలం పత్రికా రంగానికి తాను సేవలందించిన అనుభవాలను ఆయన చైర్మన్‌తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాలగంగాధర తిలక్, కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత జర్నలిస్ట్ గారపాటి ఉపేంద్రబాబు దంపతులను సన్మానిస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, సెక్రటరీ ఎం.బాలగంగాధర్ తిలక్, కంటెంట్ ఎడిటర్ కె.శరత్‌బాబు

30 శాతం రాయితీతో ఆప్కో వస్త్రాలు

డిఎంఒ ఎస్.రఘునంద

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఆప్కో వస్త్రాలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు ఆప్కో వస్త్రాల అమ్మకాలపై 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆప్కో మండల వాణిజ్య అధికారి యస్.రఘునంద ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, చీరాల కాటన్ చీరలు, ఉప్పాడ వేంకటగిరి, మాధవరం పట్టు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, దుప్పట్లు, టవల్స్, లుంగీలు వంటి చేనేత వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆప్కో షోరూముల ద్వారా అమ్మకాలపై 30 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విజయవాడ ఏలూరు రోడ్డు రామమందిరం సమీపంలో గల ఆప్కో మెగా షో రూమ్, అమరావతి షోరూమ్, ఫాలీక్లినిక్ రోడ్డులోగల ఆప్కో సెలెబ్రేషన్స్ షోరూమ్‌లతోపాటు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలోని అన్ని ఆప్కో షోరూముల ద్వారా 30 శాతం రాయితీపై అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని చేనేత వస్త్ర అభిమానులు వినియోగించుకొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంతోపాటు నేత పరిశ్రమలకు చేయూతనివ్వాలని డిఎంఒ రఘునంద కోరారు.

మొబైల్ కోర్టులో పలువురికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ

నగరంలోని సర్కిల్-1 కార్యాలయంలో మంగళవారం మొబైల్ కోర్టును నిర్వహించారు. కక్షిదారులకు న్యాయమూర్తి యు. రామ్మోహన్ కౌన్సెలింగ్ నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై శానిటరీ ఇన్స్పెక్టర్లు 20 కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. వీరికి న్యాయమూర్తి రూ.12,260 జరిమానా విధించారు. మరోసారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. అనంతరం న్యాయమూర్తి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు డా.సురేష్ బాబు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

నిబంధనలను అతిక్రమించిన వారికి జరిమానా విధిస్తున్న న్యాయమూర్తి యు.రామ్మోహన్

5 శాతం రాయితీకి 5 రోజులే గడువు

ప్రజాశక్తి - విజయవాడ

ఈ ఆర్థిక సంవత్సరానికి ఆస్తి, ఖాళీ స్థల పన్నుల చెల్లింపుపై 5 శాతం రాయితీకి ఇంకా 5 రోజులే సమయం ఉందని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం వలన నగరాభివద్ధికి దోహదపడిన వారవుతారని, పాత బకాయిలు వున్న పన్నులపై వడ్డీని మాఫీ చేసిన ప్రభుత్వం నేడు ఈ ఆర్థిక సంవత్సరానికి ఈ నెలఖారులోపు ఏక మొత్తంగా ఆస్తి, ఖాళీ స్థల పన్నులు చెల్లింపులపై 5 శాతం రాయితీని ప్రకటించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని విజయవాడ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ మూడు సర్కిల్స్ కార్యాలయాలలో నగదు కౌంటర్లు పనిచేస్తాయన్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆస్తి, నీటి, ఖాళీ స్థలం పన్నులు, డీఅండ్ వో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించి నగరపాలక సంస్థ అభివద్ధికి సహకరించాలని కోరారు.

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలోని భ్రమరాంబపురం , పాత పోస్ట్ ఆఫీస్ రోడ్ ఏరియాలోని ప్రజలకు, పోలీస్ అధికారులు చేరువ వాహనం ద్వారా దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలపై మంగళవారం అవగాహన కల్పించారు.

CHANGE OF NAME

I, **GANDROTHU VENKATA RAJESH** (New Name) S/o Gandrothu krishna Sai, Previously called **GANDUROTH VENKATARAJESH** (Old Name), resident of D.No.40-15/1-19/1, Sindu Bhavan Road, Brundavana Colony, Vijayawada, NTR District - 520010, A.P., India, and I intend to Change my name from **GANDUROTH VENKATARAJESH** (Old Name) to **GANDROTHU VENKATA RAJESH** (New Name) S/o Gandrothu Krishna Sai, Henceforth I am being called as **GANDROTHU VENKATA RAJESH** (New Name) for all purpose.

మొదటి పేజీ తరువాయి

కౌన్సిల్ నిబంధనలకు పాతర

కట్టబెట్టేందుకు ఆ పార్టీ తరుపున విజయవాడ సబ్ కలెక్టర్‌కు లేఖ రాయడం, ఇది అజెండాలోని 14వ అంశంగా తీసుకురావడం సరికాదన్నారు. ఎకరం ఏడాదికి రూ.1000 అద్దె చొప్పున 33 సంవత్సరాలకు లీజుకు ధారాదత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీనిని సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. ఎంతో విలువైన ఈ స్థలాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు వన్‌టౌన్‌లోని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరినా అధికారులు పట్టించుకోలేదని గుర్తుచేశారు. నిధుల్లేక నగరంలో అభివృద్ధి ఆగిపోయాయన్నారు. రూ.150 కోట్లు విలువైన 187 పనులు పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించగా, ఇప్పటికి కేవలం 24 పనులు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. రాణిగారితోట ప్రాంతంలో కృష్ణానది రిటైనింగ్ వాల్ పరిధిలోని స్థలాన్ని కాపాడుకోవాలనే పేరుతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.2 కోట్లను విఎంసి జనరల్ నిధుల నుంచి ఖర్చు చేయాలని ప్రతిపాదన తీసుకువచ్చారని, దీనిపై తాము అభ్యంతరం తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ నిధులను ఇరిగేషన్ శాఖ నుంచి ఖర్చు చేయించాలని సూచించారు. స్ట్రామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణానికి మంజూరైన రూ.259 కోట్ల నిధులపై అధికారపక్షంలో, అధికారుల్లో స్పష్టత లేకుండా పోయిందని కాశీనాథ్ విమర్శించారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు మాట్లాడుతూ అభివృద్ధి అంశాన్ని విస్మరించిన అధికార వైసిపి ప్రకటనలకే పరిమితం అవుతోందన్నారు. విఎంసి ఆస్తులను, నిధులను దుర్వినియోగం చేసే చర్యలకు అధికారపక్షం పూనుకుంటుందని పేర్కొన్నారు. నిధులు లేకపోవడంతో పనులు పూర్తి చేయడానికి ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకురాని దుస్థితి నెలకొందన్నారు. సమ్మర్‌యాక్షన్ ప్లాన్ అమలు కావడంలేదన్నారు. కొండ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్, మెట్ల మరమ్మతు పనులు నిలిచిపోయాయన్నారు. మంచినీటి సరఫరా వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైందన్నారున. ఈపనులు చేయాల్సిన వర్కర్లను భర్తీ చేయకుండా విఎంసి కాలయాపన చేస్తోందని విమర్శించారు.

కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.విజయకుమార్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు శాంతారామ్, ఏపీజేఏసీ జిల్లా కార్యదర్శి వైవి రావు, కలెక్టరేట్ అధ్యక్షులు పామార్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్తి వసతులతో టిడ్కో గృహాలు

రాజు, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకష్ణ, టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.చిన్నోడు, సర్వే ఏడి గోపాల్ రాజ్, ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దారు కే.ఆంజనేయులు, హౌసింగ్ డీఈ రామోజీ నాయక్, విద్యుత్ శాఖ, గ్రామ మండల సర్వే అధికారులు తదితరులు ఉన్నారు.

గుడివాడ తహశీల్దారు కార్యాలయంలో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

సిపి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టిఆర్‌జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా సుర్యరావుపేట పోలీస్ స్టేషన్, కోర్ట్ మానిటరింగ్ సిస్టం (సి.ఎం.ఎస్.), సి.డి.ఐ.సి., యుపిఎస్‌సి, సిసిఆర్‌బిఎస్‌బి విభాగాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లో సీజ్ చేయబడిన వాహనాలను, లాకప్ గదులను, కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి చట్టపరమైన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని పోలీసు అధికారులను సిపి ఆదేశించారు.

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

O.S.No. 610/2022

Between:

Jaddu Leela Mruthyumjaya, S/o. Sriramulu, Hindu, aged 58 years, R/o. D.No. 36-27-2, Balla Vari Veedhi, Innispeta, Rajamahendravaram, E.G.Dist.

...Plaintiff

AND

Duggani Venkata Ramana, S/o. Gunnayya, Hindu, aged 45 years, R/o. D.No. OD /LD-149, A Colony, Ibrahimpatnam Village and Mandal, Vijayawada Rural, Krishna Dist.

..Defendant

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.17-05-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై దావా మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు దావా మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి, **ఆర్.ఎం.కృష్ణ**
25-4-2023. అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు వారి సముఖమునకు

ఐ.పి. నెం. 5/2017

బిట్వీన్ :
షేక్ గౌస్‌గోరీ ... పిటీషనర్ / డెట్టార్
అండ్

1. యర్రంశెట్టి రాంబాబు అలియాస్ రాము
2. తుమ్మల శ్రీధర్
3. షేక్ ఇమామ్ సాహెబ్ అలియాస్ బుడా
4. సూధాని రమణ
5. గరికిపాటి శ్రీహరి
6. కారంకి రాజబాబు అలియాస్ వెంకటేశ్వరరావు
7. కొల్లివరపు నాంచారయ్య
8. పసుపులేటి లీల ... రెస్పాండెంట్స్ / క్రెడిటార్స్

3వ రెస్పాండెంట్ : షేక్ ఇమామ్ సాహెబ్ అలియాస్ బుడా తండ్రి : తెలియదు, ఆర్/ఓ, నియర్ పంచాయతీ ఆఫీస్, దావాజీగూడెం, గన్నవరం, కృష్ణాజిల్లా.

పై నెంబరు ఐ.పి.ని పిటిషనర్ గారు రెస్పాండెంట్స్‌పై ఇన్‌సాల్వెంట్స్‌గా డిక్లేర్ చేయమని పై కోర్టువారి ఎదుట దాఖలు చేసియున్నారు. సదరు పై నెంబరు గల ఐ.పి.లో 3వ రెస్పాండెంట్ అయిన షేక్ ఇమామ్ సాహెబ్ అలియాస బుడా గారికి నోటీసు నిమిత్తం ది. 01-05-2023వ తేదీన వాయిదా అయివున్నది. కావున సదరు 3వ రెస్పాండెంట్ ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

అవనిగడ్డ
ది.22-04-2023

బడే వెంకట శేషగిరిరావు, ఎం.ఎ., ఎల్‌ఎల్‌బి.,
పిటీషనరు/డెట్టార్ తరపు న్యాయవాది,
అవనిగడ్డ. సెల్ : 73963 64622.

IN THE COURT OF THE RENT CONTROLLER AT VIJAYAWADA
I.A. No. 365/2022 in R.C.C. No. 2/2022

Between :
Smt. Renimanugula Parvathi
... Petitioner / 3rd Party / Proposed 2nd Respodent
and
1. Renimanugula Nageswara Rao
and another ... Respondents
To,
Respondent No.2 :
Renimanugula Srinivasa Rao S/o Venkata Narasayya, Hindu, aged 42 years, Pvt. Employee, Residing at D.No. 50-13-2A, Ayyappa Nagar, Gangireddula Dibba, Gunadala, Vijayawada.

నోటీసు

పై నెంబరు వ్యాజ్య గ్రంథము నందు పిటీషనర్ తనను కూడా పార్టీగా / రెండవ ప్రతివాదిగా చేర్చమని కోరుచూ పై నెంబరు పిటిషన్ దాఖలు చేయగా, ఈ పిటీషన్ నందు రెండవ ప్రతివాదికి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులనుసరించి ఈ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయడమైనది.

కావున రెండవ ప్రతివాది అయిన మీరు ది. 27-4-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పైన పేర్కొన్న శ్రీ కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలయును. లేనియెడల శ్రీ కోర్టువారు చట్ట ప్రకారం మీ పరోక్షమున పై గ్రంథమును పరిష్క రించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదాతేది: 27-04-2023
విజయవాడ
తేది: 25-4-2023

ఇట్లు
సిహెచ్.సుబ్బారావు,
పిటీషనర్ తరపు న్యాయవాది.
అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ.
సెల్ : 98482 77646

కొనసాగుతున్న అన్నదానం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్)

వృద్ధులు, అనాథలు, వికలాంగులకు ఒక్క పూటైనా వారి ఆకలి తీర్చాలన్న సదుద్దేశంతో సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అమరావతి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం అన్నదానం చేస్తున్నామని కోట వారి చేయూత ఫౌండేషన్, ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సురేష్ అన్నారు. బాపులపాడు, హనుమాన్ జంక్షన్‌లో 25వ అన్నదానం చేపట్టామని పేర్కొన్నారు. ఓ రక్షక భట నిలయ ప్రముఖ ఉన్నత అధికారి సహకారంతో కోట వారి చేయూత ఫౌండేషన్ వారి పర్యవేక్షణలో జంక్షన్ నాలుగు రోడ్ల వెంబడి నిర్వాశ్రయులకు పంపిణీచేశామని వివరించారు. ఈ సందర్భంగా గుప్త దాత మాట్లాడుతూ 24 వారాలుగా నిరంతరాయంగా అన్నదానం కొనసాగించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోట వారి చేయూత ఫౌండేషన్, ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోటా సురేష్, మండల కన్వీనర్ కాలి కిరణ్ బాబు, కార్యవర్గసభ్యులు నూకల శ్రీకాంత్, అవిర్నేని జ్ఞాన ప్రకాష్(వీరయ్య), జింకా నలగామ రాజు, ఫేమస్ టైలర్ కొమ్మూరి సాంబశివరావు పాల్గొన్నారు.

కూలీలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)

ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు ఎంపిడిఒ కెఎస్‌వి శేషగిరిరావు కోరారు. మండలం పరిధి తేల్రప్రోలు పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు మట్టి పూడిక తీత పనులు జరుగుతున్నాయి. ఈ పనులను మంగళవారంనాడు ఎంపిడిఒ పరిశీలించారు. పనిలో సుమారుగా 250 మందికి పైగా పని చేస్తున్నారన్నారు. కూలీలు సమయానికి పని ప్రదేశానికి వచ్చి ఇచ్చిన కొలత ప్రకారం పని చేసి వెళ్ళాల్సిందిగా సూచించారు. గతంలో ఉన్న దినసరి వేతనాన్ని సవరించి కేంద్ర ప్రభుత్వం రూ.257 నుంచి రూ.272కు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, మేట్లు, ఉపాధి హామీ సిబ్బంది, ఎపిఒ, టిఎ, ఎఫ్‌ఎ పాల్గొన్నారు

శ్రీ చైతన్య విద్యార్థినికి జాతీయ ప్రీమియర్ అవార్డు

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్)

హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతూ ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షలను పూర్తి చేసుకున్న

అవార్డును అందుకుంటున్న యశస్వి

అనుమోతు యశస్వి తన మల్టీ టాలెంట్‌తో అందరినీ అబ్బుర పరుస్తోంది. రవి యూనిక్ వర్సిటీ ప్రతి సంవత్సరం జనవరి 11 నాడు నిర్వహించు ప్రీమియర్ అవార్డ్స్‌లో సూపర్ కిడ్, వర్సటైల్ కిడ్ అనే కేటగిరిలో ఎంపికై జాతీయ ప్రీమియర్ అవార్డును అందుకుంది. ఈ ప్రీమియర్ అవార్డ్ కోసం కొన్ని వందల మంది పోటీ పడగా ఈ అవార్డ్ యశస్విని వరించింది. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు. యశస్వికి సర్టిఫికెట్, మెమెంటో అందజేశారు. విద్యార్థిని తల్లిదండ్రులకు శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

పేకాడుతున్న ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం గొల్లనపల్లి పరిధిలో తోటలో రహస్యంగా జరుగుతున్న పేకాట శిబిరం పై మంగళవారం పోలీసులు దాడి చేశారు. ఏడుగురు జూదరులను పట్టుకుని వారి నుండి రూ.10,250నగదు, నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నారు. జూదరులను కోర్టులో హాజరుపర్చగా జరిమానా విధించారు. గన్నవరం సిఐ కనకారావు ఆదేశాల మేరకు ఎస్సై నాగరాజు నేతృత్వంలో పోలీసులు దాడి చేశారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న గీతాభాయి, రామారావు

మలేరియాపై అందరికీ అవగాహన అవసరం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రతి ఒక్కరూ మలేరియా వ్యాధి పట్ల అవగాహనా కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.జి.గీతాబాయి, జిల్లా మలేరియా అధికారి బి.రామారావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుండి ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గీతాభాయి మాట్లాడుతూ మలేరియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహనా కల్పించి తద్వారా మలేరియా వ్యాధి నిర్మూలనకు ఏటేటా ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. నీటి నిల్వల్లో దోమలు వృద్ధిచెందుతాయన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. దోమ కాటునుండి నివారణకు గాను దోమ తెరలు వాడాలన్నారు. జ్వర సంబంధ వ్యాధులకు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందిస్తున్నారన్నారు. జిల్లా మలేరియా అధికారి బి.రామారావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ,ఫ్రైడే డ్రై డే వంటి కార్యక్రమాల ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుండి రక్షణ పొందొచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఒ డాక్టర్. శర్మిష్ఠ, ఎఒ సాంబి రెడ్డి, హెచ్ఇ రాజేంద్ర కుమార్, యం.పి.హెచ్.ఇ.ఓ. సుకుమార్, మురళి, మోహనరావు, యం.పి. హెచ్.ఎస్. రాఘవేంద్రరావు, సుభాషిణి, ఎఎన్ఎంలు, ఆశా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్‌బాల్‌లో చందు, తేజేష్‌లకు కాంస్య పతకాలు

గన్నవరం : సోమ, మంగళవారాల్లో అనంతపురంలో జరిగిన షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు కృష్ణాజిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు డి.చందు, ఆర్.తేజేష్‌లు విజయ దుందుభి మ్రోగించి కాంస్య పతకాలను చేజిక్కించుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ రవీంద్ర భవాని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించగలిగే విధంగా ఆ విద్యార్థులకు శిక్షణ నిచ్చి, అనంతపురం వెళ్ళేందుకు వాకర్స్ అసోసియేషన్ చంద్రశేఖర్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామోపాధ్యాయులు దనాల నాగరాజును ప్రధానోపాధ్యాయిని అభినందించారు.



బుక్‌లెట్లను అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

జగన్‌కు మరోసారి అధికారం తథ్యం : సింహాద్రి

ప్రజాశక్తి-మోపిదేవి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి అధికారం చేపట్టడం తథ్యమని అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు స్పష్టం చేశారు. మోపిదేవి మండల పరిధిలోని కే కొత్తపాలెం ఎస్సీ కాలనీలో జరుగుతున్న జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో సోమవారం రమేష్ బాబు పాల్గొన్నారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులతో కలిసి రమేష్ బాబు గృహాలను సందర్శించి జగన్ స్టిక్కర్లను తలుపులపై అంటించడంతోపాటు తానే స్వయంగా గృహాల యజమానుల అనుమతితో ఫోన్లపై జగన్ స్టిక్కర్లను అంటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ మట్టి వెంకట రాజాచంద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రమేష్ బాబు గ్రామస్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అబద్దాలను ప్రతిపక్షాలు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కైతేపల్లి యాకోబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరరావు, నాగాయతిప్ప పంచాయతీ సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు మత్తి లత, పిఏసిఎస్ ఛైర్మన్ తుటారం కృష్ణ, మాజీ సర్పంచ్ పోలిమెట్ల వెంకటేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్లు మత్తి వెంకట విశ్వేశ్వరరావు, చందన మురళి, పోలిమెట్ల జోత్స్న, పూషడపు వెంకటేశ్వరరావు, ఆర్ రాం ప్రసాద్, కొక్కిలిగడ్డ మాధవరావు, పోలిమెట్ల చంటి, ఆరుంబాక పాములు, ఆరుంబాక శివమణి, బుర్రె శామ్ సోన్, ఆరంబాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక చైతన్యం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కృష్ణయ్య

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

గిరిజనులంతా విద్య ద్వారా సామాజిక చైతన్యం సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి. ఆర్.కృష్ణయ్య కోరారు. కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక 22 వ

మాట్లాడుతున్న కె.వి.ఆర్.కృష్ణయ్య

వార్డులోని ముస్తాఖాన్ పేట, దేవుడు తోట గిరిజన యానాది కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. యానాదులకు అధార్ లాంటి ధ్రువ పత్రాల జారీలో రెవెన్యు అధికారులు చొరవ చూపాల్సిందిగా ఆదేశించారు. ఉచిత న్యాయ సహాయానికి తమ కార్యాలయం, వాలంటీర్లు అందుబాటులో ఉంటారన్నారు. అవసరం మేరకు సంప్రదించాల్సిందిగా కోరారు. న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు సిహెచ్ ముసలయ్య న్యాయ సేవాధికార సంస్థ సేవలను వివరించారు. స్థానిక కార్పొరేటర్ ఎకసిరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యానాదులకు ధ్రువ పత్రాల మంజూరు లో అధికారులు వేగవంతంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి వినియోగించేందుకు స్టీలు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారి రమేష్ , పారాలీగల్ వాలంటీర్ విజయమ్మ గిరిజనులు పాల్గొన్నారు.

వీరవల్లికి 4 విభాగాల్లో ఉత్తమ అవార్డులు

గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామారావు

ప్రజాశక్తి- గన్నవరం(హనుమాన్‌జంక్షన్)

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా నాలుగు విభాగాల్లో ఆరోగ్యకరమైన గ్రామ పంచాయతీ రెండో ర్యాంకు, సుపరిపాలన రెండో ర్యాంకు,స్వయం సమృద్ధితో మౌలిక సదుపాయాలు రెండో ర్యాంకు, సామాజిక భద్రతలో మూడో ర్యాంకు సాధించినందుకు గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామారావు అవార్డులను అందుకున్నారు. బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యర్రగొర్ల నరేష్, జెడ్పీటీసీ కొమరవల్లి గంగా భవాని, ఎంపిడిఒ ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. వీరవల్లి సర్పంచ్ పిల్లా అనిత రామారావు మాట్లాడుతూ వీరవల్లి గ్రామానికి 4 అవార్డులను రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డులు రావటానికి కృషి చేసిన పాలక మండలి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ ఈవో శ్యామలరావు, పంచాయతీ, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, సహకరించిన గ్రామస్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మెరుగైన పరిపాలన అందించి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకుని గ్రామ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేస్తామని చెప్పారు.

పురస్కారాన్ని అందుకుంటున్న సర్పంచ్ పిల్లా అనితా రామారావు

ఆదిశంకరాచార్యుల జయంతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడిలో మంగళవారం జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యుల వారికి పంచామత అభిషేకము, శంకర పూజ, యతివందనం నిర్వహించారు. అనంతరం చింతపల్లి ఆంజనేయ ఘనపాటి, పురాణ పండిట్ చింతలపాటి వెంకటేశ్వరశర్మ జగద్గురు ఆది శంకరాచార్యుల విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసులు, బుద్దా రాంబాబు, బచ్చు మాధవీ కృష్ణ పాల్గొన్నారు. నున్నలోని చిన్న కంచి ఆశ్రమం నుండి శ్రీ సదా శివానంద సరస్వతీ స్వామీజి దుర్గగుడికి రాగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నగరోత్సవ కార్యక్రమం మంగళవారం సాయంత్రం మహామండపం నుండి బయలుదేరి కనకదుర్గా నగర్, రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, కోమల విలాస్ సెంటర్, సామరంగం చౌక్, బ్రాహ్మణ వీధి రథం సెంటర్ మీదుగా తిరిగి మహామండపం చేరుకుంది.

44వ డివిజన్లో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ముఖ్య కేంద్రాల్లో విజయవాడ నగరపాలక సంస్థ తరఫున చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. మంగళవారం 44వ డివిజన్ చెరువు సెంటర్లో కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కువగా ఎండబారిన పడకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, వాటర్ సెక్షన్ డిఈ శివాజీ, వాటర్ సెక్షన్ పీటర్, ఖాజా పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-వన్‌టౌన్ న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ట్యుటోరియల్స్ నిర్వహిస్తూ పేద విద్యార్థులకు ఉచితంగా చదువు నేర్పిస్తున్న ఫౌండర్ సెక్రటరీ జి.సాయి వినయ్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన పలువురు విద్యార్థులకు అభినందన కార్యక్రమం మంగళవారం న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఉచిత విద్య, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు పౌష్ఠిక ఆహారం అందించడం, అన్నార్తులకు, వద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలు వంటి వాటికి ఆర్గనైజేషన్ సహాయ సహకారాలను అందచేయటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి -వన్‌టౌన్: ఎంకె.బేగ్ అండ్ నజ్మాబేగం చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఎంఎఎన్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఎర్రకట్ట వద్ద చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం వంద మంది బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యం.ఎస్ బేగ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ షేక్ హబీబ్, సయ్యద్ ఫయాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శిగా మల్లికార్జునరావు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్ర బంగారు, వెండి, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా జగ్గయ్యపేటకు చెందిన షరాబు వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి కొంకిమళ్ళ మల్లికార్జునరావు (మల్లు)ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావును మాజీ మున్సిపల్ చైర్మన్, సంఘం అధ్యక్షులు శ్రీరాం సుబ్బారావు, గౌరవాధ్యక్షులు శ్రీరాం రామకష్ణ, కోశాధికారి యర్రం శివప్రసాద్, ఉపాధ్యక్షులు కొత్తమాసు మల్లికార్జునరావు, జేఆర్సీ విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, శ్రీరాం సీతారామమూర్తి తదితరులు అభినందించారు.

ప్రజల భాగస్వామ్యంతో మలేరియా కట్టడి : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

మలేరియా వ్యాప్తికి గల కారణాలపై అవగాహన కలిగి నివారణా చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మలేరియా శాఖ ఆధ్వర్యంలో పాత ప్రభుత్వ ఆసుపత్రి పద్ద నిర్వహించిన అవగాహనా ర్యాలీని మంగళవారం కలెక్టర్ డిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం అవసరం అన్నారు. మలేరియా వ్యాధి నివారణ చర్యలు ప్రతి ఇంటి నుండి ప్రారంభంకావాలన్నారు. మలేరియా వ్యాధి ప్రబలకుండా దోమల పెరుగుదలను అరికట్టాలన్నారు. ఇంటి పరిసరాల్లోని మురికి కాలువలో చెత్తా చెదారం నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మురికి నీరు ఎప్పుడూ పారేటట్లు చూడాలని ఇంటి పరిసరాలలో ఖాళీ టైర్లు, సీసాలు, కొబ్బరి బొండాలు తదితర పరికరాల్లో నీటి నిల్వ ఉండి దోమలు పెరుగుదలకు దోహదం చేస్తాయని పనికిరాని వస్తువులను తొలగించి నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటే దోమల పెరుగుదలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ వి.రామిరెడ్డి, డిఎంహెచ్‌వో డాక్టర్ ఎం. సుహాసిని, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ నళినీదేవి, ఎస్పిహెచ్‌వో డాక్టర్ నరసింహనాయక్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం:** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ సందేశ్, డాక్టర్ చెన్నకేశవ ఆధ్యర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందేశ్ మాట్లాడుతూ మలేరియా

రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ శ్యాంసుందరరావు, పిహెచ్‌ఎన్ లక్ష్మి, హెచ్‌వి భవాని, హెల్త్ అసిస్టెంట్‌లు సురేష్, నాగేశ్వరరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి:** ఇంటి పరిసర ప్రాంతాలను ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకోవాలని, మురికినీరు నిల్వ లేకుండా చూసుకోవాలని వత్సవాయి ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ సుష్మా ప్రియదర్శిని అన్నారు. మంగళవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన వత్సవాయిలో ర్యాలీ నిర్వహించారు. దోమల వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు.

మేడేను జయప్రదం చేయండి : సిఐటియు

ఇబ్రహీంపట్నం పారిశ్రామిక వాడ కార్మికులతో శ్రీనివాస్

ప్రజాశక్తి-కంచికచర్ల

మేడే కార్యక్రమాన్ని కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం కంచికచర్లలో కార్మికుల పని ప్రదేశాల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడే రోజున కార్మికుల పని ప్రదేశాల్లో జెండా ఎగురవేయడంతో పాటు మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ చేయటం, చలివేంద్రాలు ఏర్పాటు చేయటం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు మండల కార్యదర్శి బెజ్జం భూషణం, వాణి, ఆటో నాయకులు బుజ్జి, ధావలా, వీరయ్య, వెంకటరత్నం, శివ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి పారిశ్రామికవాడ హెచ్‌పిసియల్ ఒప్పంద కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తుందన్నారు. కార్మికులకు నష్టదాయకమైన లేబర్‌కోడ్స్‌ను తక్షణమే రద్దు చేసేలా కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మేడే రోజున కార్మికులు ఉన్న అన్ని ప్రాంతాలలో ఎర్రజెండాలను ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం.మహేష్, హెచ్‌పిసియల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు శేఖర్, రాజశేఖర్, చెన్నారావు, పిచ్చియ్య, బ్రహ్మయ్య, జయరాజ్, బాలకృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జి.కొండూరు:** జి.కొండూరు సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ మేడే కార్యక్రమాలను కార్మికులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి కె.బాలకృష్ణ, జి.కొండూరు మండల అధ్యక్షులు ఎస్.సుందరరావు, ఆటో యూనియన్ నాయకులు సదాశివరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు హిందూ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఈ నెల 30 నుంచి కర్నూల్‌లో జరిగే 8వ రాష్ట్ర స్థాయి జూనియర్ రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కష్ణా జిల్లా జట్టుకు వన్‌టౌన్ కొత్తపేటలో గల ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. బాలుర జట్టుకు బిళ్ల హరి సాయిబాబు, ఎం.లక్ష్మీనారాయణ, సిహెచ్.సాయిబాబు, బాలికల జట్టుకు జి. మోనికా, వి.గీతశ్రీ, కె.వరలక్ష్మి ఎంపికయ్యారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల కమిటీ కార్యదర్శి కె.ఎల్.వి మోహనరావు, కోశాధికారి జి. బాబా విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.వి.ఎస్. ప్రసాద్, ఎస్.లక్ష్మీ ,జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు కొరగంజి జగన్నాథరావు, కార్యదర్శి ఎన్.చంద్రకళ అభినందించారు.

రమేష్ ఆసుపత్రిలో 'మైట్రా క్లిప్స్' చికిత్స

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: గుంటూరులోని రమేష్ హాస్పటల్స్‌లో రాష్ట్రంలోనే తొలిసారిగా విజయవంతంగా 'మెట్రా క్లిప్స్' చికిత్సను నిర్వహించినట్లు రమేష్ హాస్పటల్స్ సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ నాగశ్రీ హరిత తెలిపారు. రమేష్ హాస్పటల్స్ నందు మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 78 సంవత్సరాలు వయసు కలిగిన రోగి ఆయాసం, నిస్సత్తువ వంటి లక్షణాలతో మంచానికే పరిమితమైన స్థితిలో కుటుంబ సభ్యులు రమేష్ హాస్పటల్స్‌కు తీసుకువచ్చినట్లు తెలిపారు. గతంలో క్యాన్సర్ చికిత్స, గుండె రక్తనాళాలకు స్టెంట్ యాంజియోప్లాస్టీ నిర్వహించిన వైద్య చరిత్ర కలిగిన ఆరోగికి గుండె వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గుండె వైద్య పరీక్షల్లో గుండె కవాటమైన మైట్రల్ వాల్వ్ లీక్ అవుతున్నట్లుగా నిర్ధారణ అయ్యిందన్నారు. రోగి యొక్క వయసు అనారోగ్య సమస్యలు, గతంలో జరిగిన వైద్య చికిత్సలు, వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్సకు సహకరించనందున ఇన్వేజివ్ పద్దతిలో నిర్వహించే 'మైట్రా క్లిప్' చికిత్స ఉపకరిస్తుందని కుటుంబ సభ్యులకు తెలియచేసి విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. సాదారణంగా మైట్రల్ వాల్వ్ లీక్ గుండెపోటు వలన గాని, కవాట నిర్మాణంలో తలెత్తే లోపాల వలన గాని సంభవిస్తూ ఉంటాయన్నారు. ఇటువంటి రోగులలో ఓపెన్ హార్ట్ ద్వారా వాల్వ్ మార్పిడి శస్త్ర చికిత్స కానీ, మందులతో కానీ 99 శాతం సత్ఫలితాలను ఇవ్వవమని తెలిపారు. ఈవ్యాధితో జీవనకాల వ్యవధి కూడా రెండు నుండి మూడు సంవత్సరాలు మాత్రమే ఉంటుందన్నారు. గతంలో ఇటువంటి లక్షణాలు ఉన్న రోగులకు ఎటువంటి ప్రత్యామ్నాయ చికిత్స వైద్య విధానాలు అందుబాటులో ఉండేవికావన్నారు. కాని ఈమద్య కాలంలో వచ్చిన అత్యాధునిక వైద్య విదానమైన ఎటువంటి కోత గాటు లేకుండా యాంజియోగ్రామ్ పద్దతిలో ఇన్వేజివ్ విధానంలో నిర్వహించే ' మైట్రా క్లిప్ ' వైద్య చికిత్స మైట్రల్ వాల్వ్ లీక్ రోగులకు స్వాంతన కలిగిస్తుందని అన్నారు. రోగికి గత ఆదివారం నాఉ రాష్ట్రంలో మొదటిసారిగా విజయవంతంగా

మాట్లాడుతున్న డాక్టర్ నాగశ్రీ హరిత

సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దగ్గుపాటి రమేష్ ఆధ్వర్యంలో వైద్య చికిత్స అందించినట్లు తెలిపారు. అమెరికా, యూరోపియన్ వంటి దేశాల్లో గత రెండేళ్లుగా ఈవైద్య చికిత్సను చేస్తున్నారని, మన దేశంలో కూడా అతి కొద్ది సెంటర్లలో మాత్రమే ఈవైద్య చికిత్స అందుబాటులో ఉందన్నారు. ఈరోగికి వాల్వ్ లీకేజీ గణణీయంగా తగ్గి మంగళవారం డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. చికిత్సలో కార్డియాక్ ఎనస్థటిస్ట్ డాక్టర్ బికాస్ సాహు, సీనియర్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ జయరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య బృందాన్ని రమేష్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.